నిజామాబాద్ గురువారం 10 ఏప్రిల్ 2025
THURSDAY, APRIL 10, 2025

## బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ



వివరాలు తెలుసుకుంటున్న మాజీమంత్రి జోగు రామన్న

భీంపూర్, ఏప్రిల్ 9 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం కరంజి(టి) గ్రామానికి చెందిన రైతు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బక్కి బాపు అనారోగ్యానికి గురికాగా బుధవారం మాజీమంత్రి జోగు రామన్న పరామర్శించారు. పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు నరేందర్‌యాదవ్, ఆకటి నరేందర్‌రెడ్డి, కల్చాప్‌యాదవ్, ముకుంద, సంతోష్,లస్మన్న, దేవన్న , సతీశ్, ప్రవీణ్ ఉన్నారు.

## ఉదారత చాటుకున్న ఉపాధ్యాయులు

బోథ్, ఏప్రిల్ 9: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కౌఠ(బీ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఆడే గాయత్రి అనే విద్యార్థిని కుటుంబానికి ఉపాధ్యాయులు, సిబ్బంది ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గాయత్రి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఆ కుటుంబీకులు నిరాశ్రయులయ్యారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రూ.11 వేలు జమ చేసి రాంనగర్‌లోని వారి కుటుంబీకులకు అందజేశారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఎంపీని కలిసిన సీసీఐ సాధన కమిటీ సభ్యులు



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న సాధన కమిటీ సభ్యులు

ఎదులాపురం, ఏప్రిల్ 9 : మూతపడ్డ సీసీఐను పునః ప్రారంభించాలని సీసీఐ సాధన కమిటీ సభ్యులు బుధవారం ఆదిలాబాద్‌లో ఎంపీ నగేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనల మల్లేశ్, కో కన్వీనర్లు విజ్జగిరి నారాయణ, వెంకట్ నారాయణ, ఈశ్వర్ దాస్, సభ్యులు ఎస్ అరుణ్ కుమార్, స్వామి, విఠల్ ఉన్నారు.

## అన్యాకాంత్రమవుతున్న స్థలాన్ని కాపాడండి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 9 : నిర్మల్‌లోని భీమన్న గుట్టలో అన్యాక్రాంతమవుతున్న 63 ఎకరాల స్థలాన్ని కాపాడాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ముదిరాజ్ కులస్థులు అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటకారి సాయన్న మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుంచి భీమన్న ఆలయం ఉందని తమ కులస్తులకు కేటాయించిన స్థలాన్ని తిరిగి ఇప్పించాలని కోరారు. ఇక్కడ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకరి సాయి, గణేశ్, రాజేశ్, ఉమామహేశ్వర్, శంకర్, ఆనంద్ ఉన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు



యోగా పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ముథోల్, ఏప్రిల్ 9 : నిర్మల్ జిల్లా ముథోల్‌లోని రబీంద్ర పాఠశాలకు చెందిన విద్యార్థులు యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పంజాబ్ లుదినాకు చెందిన వారు నిర్వహించిన 16వ జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. అండర్ -14 విభాగంలో నమ్రత, మధుప్రియ, బాలుర విభాగంలో మహేశ్, అండర్ -12 విభాగంలో పవన్ పతకాలు సాధించినట్లు వివరించారు. విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్ పాల్గొన్నారు.

## నాగోబాకు జలాభిషేకం



శుద్ధ జలాలను తీసుకెళ్తున్న ఆదివాసీ గిరిజన యువతులు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 9: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనుల యువతులు శుద్ధ జలాలతో నాగోబా ఆలయానికి చేరుకున్నారు. నాగోబాకు శుద్ధ జలాలతో జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన పెద్దలు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చైత్రమాసంలో గావ్‌సాత్ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

## కుమారుడు మనోవేదనకు గురి చేస్తున్నాడు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 9: దిలావర్‌పూర్‌కు చెందిన బెల్ల నర్సయ్య పెద్ద కుమారుడు బెల్లాల లక్ష్మీనారాయణ తన తండ్రి మీద ఉన్న మొత్తం ఆస్తిని తన పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేసుకుని తమని తమ కుమార్తెలను మనో వేదనకు గురి చేస్తున్నాడని రోదిస్తూ బుధవారం ఎస్పీ జానకీషర్మిలను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిన కుమారుడు మానసిక క్షోభకు గురి చేస్తున్నాడని అతనిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించిన ఎస్పీ జానకీ షర్మిల దిలావర్‌పూర్ ఎస్ఐ సందీప్‌కు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## 10 నుంచి సదరమ్ శిబిరాలు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 9: దివ్యాంగులకు ఈ నెల 10 నుంచి సదరమ్ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఆర్డీవో శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని వెయిటింగ్ లిస్టులో ఉన్న దివ్యాంగులకు సెల్ నంబర్‌కు వచ్చిన మెసేజ్ వచ్చిన ప్రకారం ఆయా తేదీల్లో నిర్వహించే సదరమ్ శిబిరాలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ నెల 10న దృష్టి లోపం ఉన్న వారికి, 11న ఆర్థోపెడిక్ దివ్యాంగులకు జిల్లా ప్రధాన దవాఖానలో ఉదయం 9 గంటలకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో శిబిరాలకు హాజరు కావాలని కోరారు.

# పిప్పల్‌ధరిలో నీటి ఎద్దడి

బోథ్, ఏప్రిల్ 9: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పిప్పల్‌ధరి గ్రామంలో నీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాకపోవడంతో గ్రామస్తులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి బుధవారం గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు నడుంబిగించారు. రోడ్ల శంకర్ అనే రైతు పొలం నుంచి పైపులైన్ ఏర్పాటు చేయించి గ్రామం వరకు నీటిని తీసుకువచ్చారు. గ్రామస్తులు బిందెలతో నీరు తీసుకునేలా ఏర్పాటు చేయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచి గ్రామంలోని సమస్యలు పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచ్ ఆరోపించారు. కనీసం నీటి సరఫరా కూడా సక్రమంగా అయ్యేలా చూడడం లేదన్నారు.



నీళ్లు నింపుకుంటున్న మహిళలు

# గుర్తించిన లోపాలు సరి చేసుకోవాలి

- ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్
- ప్రైవేట్ దవాఖానలు తనిఖీ

ఎదులాపురం, ఏప్రిల్ 9 : ప్రైవేట్ దవాఖానల నిర్వహణలో గుర్తించిన లోపాలను వారంలోగా సరి చేసుకోవాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని అంజుమ్ (డెంటల్), శ్రీ వెంకటేశ్వర(ఆర్థో) దవాఖానాలు ఆయన తనిఖీ చేశారు. దవాఖాన నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా లేదని పరిశీలించారు. ముందుగా ఫైర్‌సేఫ్టీని పరిశీలన చేసి సిబ్బందికి సూచనలు చేశారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాటిపై దృష్టి పెట్టాలన్నారు. శ్రీ వెంకటేశ్వర ఆర్థో దవాఖానలో రేట్ చార్ట్‌పై ఎక్స్‌రే ధర లేకపోవడంతో వెంటనే ధర వేయించాలన్నారు. అలాగే బయో మెడికల్ వేస్టేజ్ అప్డేటెడ్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. ఇవి లేకపోవడంతో వైద్యుడికి జారీ చేశామన్నారు. ప్రతి ప్రైవేట్ దవాఖాన నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఇన్‌చార్జి మాస్ మీడియా అధికారి వెంకట్‌రెడ్డి, సిబ్బంది రామప్రసాద్ ఉన్నారు.



శ్రీ వెంకటేశ్వర దవాఖానలో సర్టిఫికెట్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

# పోషకాహారంపై అవగాహన కల్పించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 9 : చిన్నారులు, గర్భిణుల్లో రక్తహీనతను నియంత్రించేందుకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుదవారం నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో పోషణ్ పక్వాడ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 22 వరకు జిల్లాలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవో నాగమణి, ఏసీడీపీవో నాగలక్ష్మి, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్‌సింగ్, ఎంసీహెచ్ హెచ్‌వోడీ సరోజ, జిల్లా సమన్వయకర్త నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

### మెరుగైన వైద్య సేవలందించాలి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో రాజేందర్, పీఆర్ ఈఈ శంకరయ్య, అధికారులు పాల్గొన్నారు.

### బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు దశలవారిగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సమగ్ర ఆరోగ్య కార్డులను తయారు చేయాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రామారావు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీటీం

ఎదులాపురం, ఏప్రిల్ 9 : మహిళలు, చిన్నారులు భయాందోళన లేకుండా ఎలాంటి సమస్యలు ఉన్న ఆదిలాబాద్ షీటీం బృందాన్ని సంప్రదించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్‌లోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో షీటీం బృందంచే సమావేశం నిర్వహించారు. ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షీటీం బృందాన్ని మరింత పటిష్టంగా ఏర్పాటు చేసి సిబ్బందిని మరింత కేటాయించామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు కళాశాలలో, పాఠశాలలో ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే ఆదిలాబాద్ షీటీంను నంబర్ 8712659953ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా మహిళలు ముఖ్యంగా ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా వేధింపులకు గురైతే, లేదా పని ప్రదేశాలలో అధికారులచే వేధింపులకు గురైతే ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు.

## వాటర్ షెడ్ యాత్ర ప్రారంభం



వాటర్ షెడ్ యాత్రను ప్రారంభిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

తలమడుగు, ఏప్రిల్ 9 : ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఝరి గ్రామంలో ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన 2.0 వాటర్ షెడ్ పథకంలో భాగంగా వాటర్ షెడ్ యాత్ర మొబైల్ వాహనాన్ని బుధవారం కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. అనంతరం చెక్ డ్యామ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ప్రధానమంత్రి సందేశాన్ని విన్న అనంతరం గ్రామస్తులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. వాటర్ షెడ్ యాత్ర నార్నూర్, తలమడుగు మండలాల్లో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో రవీందర్, తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంపీడీవో శేఖర్, ఏవో ప్రమోద్ రెడ్డి, వాటర్ షెడ్ సిబ్బంది, పటేల్, మండల సమైఖ్య అధ్యక్షురాలు ప్రమీల పాల్గొన్నారు.

### లబ్ధిదారుని ఇంట్లో భోజనం..

ఝరి గ్రామానికి చెందిన ఉపేందర్ యాదవ్, కౌసల్య బాయి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి భోజనం చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 70శాతం సన్నబియ్యం పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వాజీద్, సివిల్ సప్లయ్ మేనేజర్ సుధ, తహసీల్దార్ రాజ్‌మోహన్, డీఆర్డీవో రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ముథోల్, ఏప్రిల్ 9 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోమల్ రెడ్డి అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని ఆష్టా గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శివ కుమార్, ఏపీఎం గురుచరణ్, అధ్యక్షురాలు లోలం కవిత, వీడీసీ సభ్యులు, శ్రీనివాస్, ముత్యం, ఆకుల కిషన్, సాయరెడ్డి పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ), ఏప్రిల్ 9 : నర్సాపూర్(జీ) మండలంలోని అర్లి, తురాటి, చాక్‌పెల్లి, డొంగుర్గాం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం సునంద ప్రారంభించారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

ఉట్నూర్, ఏప్రిల్ 9: ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. బుధవారం కుమ్రం భీంఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలోని ఆశ్రమ బాలుర పాఠశాల, గోలేటి, ఆసిఫాబాద్ ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటలను పరిశీలించడంతో పాటు విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

## వాహనాలకు నంబర్ ప్లేట్లు బిగించాలి

బేల, ఏప్రిల్ 9: వాహనదారులు తమ వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు బిగించాలని లేనిచో వాహనాలు సీజ్ చేస్తామని ఎస్ఐ దివ్య భారతి అన్నారు. బుధవారం బేలలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. పట్టుబడ్డ వాహనాల్లో నంబర్ ప్లేట్ లేని 8 వాహనాలకు నంబర్ ప్లేట్లు బిగించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జీవన్, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాలలో అవినీతిని అరికట్టాలి

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 9 : జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

# పెండింగ్ వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వాలి

ఎదులాపురం, ఏప్రిల్ 9 : ఆదిలాబాద్ విద్యుత్ సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు వెంటనే ఇవ్వాలని ఎన్‌పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఇంజినీర్ జేఆర్ చౌహాన్ సూచించారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఎస్సీ కార్యాలయంలో సర్కిల్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, సబ్ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ నాటికి 33కేవీ, మే 31 నాటికి 11కేవీ పోల్ నంబర్లు పూర్తి చేయాలని సూచించారు. ఎండకాలం కార్యాచరణ ప్రకారం అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు చార్జీ వేయాలని, ఓవర్‌లోడ్ ఉన్న వాటిని మెరుగుపర్చాలన్నారు. లైన్ పెట్రోలింగ్ చేసి ట్రిప్పులను తగ్గించాలని, చెడిపోయే ట్రాన్స్‌ఫార్మర్ల నివేదికలు అందజేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల డిజిలైజేషన్ పూర్తి చేయాలని, ఈదురుగాలుల వల్ల అత్యావసర స్తంభాలను వినియోగించుకునేలా అంచనాలు తయారు చేయాలని సూచించారు. సమావేశంలో డీఈలు ఈదన్న, హరికృష్ణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి



గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

భైంసా, ఏప్రిల్ 9 : విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలని పలువురు అన్నారు. మంగళవారం రాత్రి నిర్మల్ జిల్లా భైంసాలోని నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏజీఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభు, నరేశ్, అజీమా, కల్పన, ఏవో గజ్జారాం, ప్రసన్న, హరిత, గంగాధర్ పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయయాత్ర



యాత్రను ప్రారంభిస్తున్న జాన్సన్‌నాయక్, రాథోడ్ రితీశ్, బజరంగ్‌దళ్ నాయకులు

కడెం, ఏప్రిల్ 9 : నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పాండవాపూర్ హనుమాన్ ఆలయంలో బజరంగ్‌దళ్ నాయకులు ప్రత్యేక పూజలు చేసి పెద్దూర్‌లోని హనుమాన్ ఆలయం వరకు నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్రను బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రితీశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నాయకులు, హనుమాన్‌మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

### కేజీబీవీపై చర్యలు తీసుకోవాలి

దిలావర్‌పూర్, ఏప్రిల్ 9 : దిలావర్‌పూర్‌లోని కేజీబీవీలో అవినీతి, విద్యార్థుల హక్కుల ఉల్లంఘన, ప్రభుత్వ పథకాల దుర్వినియోగంపై గ్రామస్తులు బుధవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, భోజనం, వసతి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. విద్యార్థులతో బలవంతంగా పాఠశాల పనులు చేయిస్తున్నారని అన్నారు. విద్యార్థులను వేధిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ గ్రామస్తులు, యువకులు ఉన్నారు.

## భూగర్భ జలాలు పెంచే పనులు చేయాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 9: వ్యవసాయ భూములతో పాటు భూమిలో భూగర్భ జలాలు పెంచే పనులు చేయాలని జిల్లా అదనపు పీడీ కుటుంబ రావ్ అన్నారు. బుధవారం ఇంద్రవెల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. గ్రామాలతో పాటు గ్రామ పంచాయతీల వారీగా ఈజీఎస్ పనులతో పాటు కూలీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రణలో భాగస్వాములు కావాలి

నార్నూర్, ఏప్రిల్ 9 : ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో జవహర్‌లాల్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లోని సంతలో ప్లాస్టిక్ నియంత్రణపై చిరువ్యాపారులకు అవగాహన కల్పించారు. మండల పంచాయతీ అధికారి సాయిప్రసాద్‌తో కలిసి వ్యాపారులకు కాటన్ సంచులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్‌లోని ఎక్స్‌రోడ్డు వద్ద కాటన్ పరిశ్రమ ఉందని అక్కడ గుడ్డ సంచులు ఆర్డర్‌తో తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మోతీరాం, అవినాశ్, విజయ్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భైంసా, ఏప్రిల్ 9 : నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని అనితకు రూ. 27వేలు, ద్రుపతి బాయి రూ. 25వేలు, హరిత రూ. 22,500, భైంసా మండలంలో చంద్రే అమృతకు రూ. 18వేలు , గంగాశేఖర్ రూ. 28,500, సారిక రూ. 25,500, వెంకట్ రెడ్డికి రూ. 18,000, దేవన్నకు రూ. 10,500, బాసర మండలంలోని మల్కన్నకు రూ. 28,500 సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి. భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే రామారావు పటేల్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# రాంజీగోండ్‌కు నివాళులు

ఎదులాపురం/బోథ్/ఇచ్చోడ/ఉట్నూర్‌రూరల్/ఇంద్రవెల్లి/ నార్నూర్/ నిర్మల్ అర్బన్/దస్తురాబాద్, ఏప్రిల్ 9 : భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య పోరాట యోధుడు రాంజీగోండ్ వర్ధంతిని బుధవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్, ఆదివాసీ నాయకులు, రాజకీయ నేతలు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను ఆవిష్కరించారు. ఆయన పోరాటం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమాల్లో ఆదిలాబాద్‌లో మర్సుకోల పరివార్ సభ్యులు జ్ఞానేశ్వర్, అశోక్, సోమన్న, జంగు పటేల్, కోలాం సేవ సంఘం అధ్యక్షుడు సోనేరావ్, మర్సుకోల జైతు, కేశవ్, వెంకటేశ్, బోథ్‌లో బీఆర్ఎస్ నాయకులు మల్లెపూల సుభాష్, మెడిచెల్మ ప్రవీణ్, సోలంకి సత్యనారాయణ, బుచ్చన్న, భీంరావ్, నాగోరావ్, జ్యోతిరాం, యానప్ప, కేశవ్, ఎంపీ నగేశ్, ఇచ్చోడలో తుడుందెబ్బ డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆత్రం మహేందర్, నాగేందర్, వెంకటేశ్, మల్లేశ్, సుభాష్, నరేశ్, ఉట్నూర్ మండలం లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాంజీగోడ్ నగర్‌లో రాంజీగోండ్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు మర్సుకోల తిరుపతి, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావ్, అదనపు డీఎంహెచ్‌వో కుడ్మెత మనోహర్, రాజ్‌గోండ్ సేవ రాష్ట్ర అధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్, గ్రామస్తులు, ఇంద్రవెల్లి మండలంలో ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు కనక తుకారాం, కోట్నాక్ బారిక్‌రావ్, మెస్రం నాగ్‌నాథ్, పుర్కా చిత్రు, భరత్, మడావి భీంరావ్, పృథ్వీరాజ్, గణేశ్, సుంకట్‌రావ్, నాగోరావ్, ఇంద్రుపటేల్, గాదిగూడ మండలం ఖిడ్కి గ్రామంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ), ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడే పెందోర్ దాదిరావు, పెందోర్ సంతోష్, గ్రామపెద్దలు, నార్నూర్ మండలం పరపగూడలో మర్సుకోల రాము, సిడాం జంగు, దేవ్‌రావ్,నిర్మల్‌లో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, దస్తురాబాద్‌లో తుడుందెబ్బ నాయకులు కిరణ్‌కుమార్, రాజేందర్, మహేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



బోథ్: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నిర్మల్‌అర్బన్: నివాళులర్పిస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న ఆదివాసీ గిరిజనులు

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం

కుంటాల, ఏప్రిల్ 9 : నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని ఓలాలో ఇటీవల కార్పెంటర్లు రాజశేఖర్, రంజిత్, రాకేశ్‌కు చెందిన వర్క్‌షాపులు అగ్నిప్రమాదంలో దగ్ధం కాగా మోహన్ రావు పటేల్ ప్రజాట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ బుధవారం బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన వర్క్‌షాపులను తన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు నర్సయ్య, లక్ష్మణ్ పటేల్, మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్, రవి, రఘువీర్, ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

కుంటాల, ఏప్రిల్ 9 : నిర్మల్ జిల్లా కుంటాలలోని రైతు వేదికలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ బుధవారం వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తులపై కేసు



నిందితులతో సీఐ మొగిలి, ఎస్ఐ మనోహర్

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 9 : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్‌రోడ్డు గ్రామంలో బైక్‌పై గంజాయితో వస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా బైక్‌పై వస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ మనోహర్‌తో కలిసి అదుపులోకి తీసుకున్నామని సీఐ మొగిలి తెలిపారు. వారి వద్ద నుంచి 1.25 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. వారిని విచారించగా ఆదిలాబాద్ మండలానికి చెందిన వారుగా తెలిపారు.

## ప్రియుడితో కలిసి భర్తపై హత్యాయత్నం

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 9: భార్య ప్రియుడితో కలిసి భర్తపై హత్యాయత్నం చేసిన ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బుధవారం ఎస్ఐ సునీల్ తెలిపిన వివరాల ప్రకారం..హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామానికి లాండ్గే బాపురావ్, లాండ్గే సాహేబ్‌రావ్ అన్నదమ్ములు కలిసి వ్యవసాయం చేసుకుంటున్నారు. కొద్ది రోజుల నుంచి లాండ్గే బాపురావ్ ఖైర్‌గూడలో తనకు చెందిన వ్యవసాయం చేసుకుంటున్నాడు. గోపాల్‌పూర్‌లో ఉంటున్న లాండ్గే సాహేబ్‌రావ్‌కు 2022లో దోందరి గ్రామానికి చెందిన ఎల్లవ్వతో వివాహమైంది. రెండు సంవత్సరాల నుంచి కలిసిమెలిసి ఉంటున్న భార్యభర్తలకు ఒక సంవత్సరం కూతురు ఉంది. గోపాల్‌పూర్‌లోనే నివాసము ఉంటున్న వారి చిన్నమ్మ కొడుకు సట్ల దశరథ్ నాలుగు నెలల నుంచి లాండ్గే సాహేబ్‌రావ్ ఇంటి వద్దనే ఉంటున్నాడు. సాహేబ్‌రావ్ భార్య ఎల్లవ్వతో సట్ల దశరథ్ అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. భర్త సాహేబ్‌రావ్ వారికి అడ్డువస్తున్నాడని భావించి ఎల్లవ్వ ప్రియుడు దశరథ్‌తో కలిసి భర్తపై బుధవారం ఉదయం గ్రామంలోనే గొడ్డలి కామాతో పాటు బండలతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. అనంతరం సట్ల దశరథ్, ప్రియురాలు ఎల్లవ్వ అక్కడి నుంచి ఇద్దరు కలిసి పారిపోయారు. లాండ్గే సాహేబ్‌రావ్ అన్నయ్య బాపురావ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

## ఆటో బోల్తా : ముగ్గురికి గాయాలు

నార్నూర్, ఏప్రిల్ 9 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని ఎంపల్లి ఘట్ మూలమలుపులో బుధవారం ఆటో బోల్తా పడిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాదిగూడ మండలం లోకారి(బీ) నుంచి నార్నూర్‌కు వెళ్తున్న ఆటో ఎంపల్లి ఘట్ వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కోసం క్షతగ్రతులను నార్నూర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108లో ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు సీజ్

జైనథ్, ఏప్రిల్ 9: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని పెన్‌గంగ నుంచి ఇసుక రవాణా ట్రాక్టర్‌లో పేపర్ లోడ్‌పై ఎలాంటి కవర్ లేకుండా, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నాయన్న సమాచారం మేరకు బుధవారం జైనథ్ సీఐ సాయినాథ్ ఆధ్వర్యంలోఎస్ఐ పురుషోత్తం, పోలీస్ సిబ్బంది రాఘవేంద్ర, శివాజీ, రజనీకాంత్‌తో కలిసి భోరజ్ వద్ద తనిఖీలు నిర్వహించారు. నాలుగు ఇసుక ట్రాక్టర్లు ఎలాంటి జాగ్రత్తలు లేకుండా తరలిస్తూ పట్టుబడ్డాయి. వాటిని సీజ్ చేసి తగు చర్యల నిమిత్తం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను కాపాడిన కానిస్టేబుల్

బాసర, ఏప్రిల్ 9 : బాసర గోదావరి వద్ద ఆత్మహత్యాయత్నానికి వచ్చిన ఓ మహిళను బుధవారం కానిస్టేబుల్ మోహన్‌సింగ్ కాపాడారు. వివరాల ప్రకారం... భైంసా పట్టణం కుంటగల్లీకి చెందిన మహిళ బుధవారం గోదావరి వద్దకు వచ్చి అనుమానాస్పదంగా సంచరిస్తుంది. అయితే అక్కడ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ మోహన్‌సింగ్ మహిళను వివరాలు అడగగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు వచ్చినట్లుగా తెలుసుకొని ఆమెను సముదాయించి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి ఎస్ఐ గణేశ్‌కు సమాచారం అందించారు. దీంతో మహిళకు కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబీకులకు అప్పగించామని ఎస్ఐ తెలిపారు.

## గంజాయి నిందితుడి రిమాండ్

ఎదులాపురం, ఏప్రిల్ 9: ఆదిలాబాద్‌లోని తాటిగూడకు చెందిన కలీమొద్దీన్ గంజాయి విక్రయిస్తూ మార్చి 23వ తేదీన పరారీ కాగా ఇతర కేసుల్లో వన్ టౌన్ పోలీసులు ఇటీవల అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం నిందితుడిని పిటి వారెంట్‌తో కోర్టులో హాజరుపరిచి మళ్లీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని టూ టౌన్ సీఐ కరుణాకర్ రావ్ తెలిపారు.

## ఇద్దరిపై కేసు

ఎదులాపురం, ఏప్రిల్ 9: గంజాయి సేవిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఎరోడ్రం వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు మసూద్ నగర్‌కు చెందిన మహ్మద్ అస్మరుల్లా (24), ఖానాపూర్‌కు చెందిన రెహమాన్ ఖాన్ (26) గంజాయి తాగుతూ ఉండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఆర్జీయూకేటీకి రూ.15 లక్షలు మంజూరు

బాసర, ఏప్రిల్ 9 : నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలోకి రూ. 15లక్షల నిధులు మంజూరైనట్లు వీసీ గోవర్దన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యాలయంలో వీసీ గోవర్దన్ గవర్నర్ చేతుల మీదుగా రూ. 15 లక్షల విలువ గల డిమాండ్ డ్రాఫ్ట్‌ను అందుకున్నారు. ఈ నిధులు ఆర్జీయూకేటీ విద్యార్థులకు ఇన్నోవేషన్ అండ్ ఇంక్యూబేషన్ సెంటర్ స్థాపనకు వినియోగించనున్నట్లు తెలిపారు.

## బీజాక్షరం వద్దు... అక్షరాభ్యాసమే ముద్దు

బాసర, ఏప్రిల్ 9 : ఎన్నో ఏండ్ల నుంచి వేదవ్యాసుడు నెలకొల్పిన అమ్మవారి క్షేత్రాన్ని బీజాక్షరం పేరుతో బాసర పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేస్తున్నారని, తమకు బీజాక్షరం వద్దని, అక్షరాభ్యాసమే ముద్దని బాసర గ్రామస్తులు అన్నారు. బాసర వేద పాఠశాలలో ఇటీవల జరిగిన వరుస ఘటనల నేపథ్యంలో బుధవారం గ్రామస్తులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేద భారతి పీఠం వరుస ఘటనలపై వెంటనే సర్వ సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.